## పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తాం

**- నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్**



ఖానాపూర్ గ్రామంలో జరిగిన వార్డుసభలో ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్న నార్సింగి చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్.

**నార్సింగి, జనవరి 23 ప్రభాతవార్త :** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పేదలందరికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అందేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ఖానాపూర్ గ్రామంలో జరిగిన వార్డు సభలో ప్రజలు అందజేసిన దరఖాస్తులను ఆమె తీసుకున్నారు. అంతనంర నాగపూర్ణ మాట్లాడుతూ ఇప్పుడు నడుస్తున్నది ప్రజాపాలన అని, ప్రజలందరికి మేలు జరిగే పతకాలే వస్తాయన్నారు. అన్ని పతకాలను అర్హులందరికి అందించేందుకు అహర్నిషలు మేము కష్టపడుతామన్నారు. సీఏం రేవంత్‌రెడ్డి పరిపాలన తీరు వైఎస్సార్ పాలనను గుర్తుకు తీసుకువస్తుందన్నారు. రైతులకు అగ్రపీఠం వేస్తూ, అనేక సంక్షేమ పతకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గండయ్య ముదిరాజ్, రామేశ్వరం నర్సిహ్మా, నార్సింగి సహకార సంఘం చైర్మన్ టి.కృష్ణ, కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కౌటికె విఠల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:** ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జాతీయ సలహాదారులు, ఆలిండియా సిఎల్ఐఏ చైర్మన్, జాతీయ సలహాదారు కౌటికె విఠల్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేట్ న్యాయవాది, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జాతీయ సలహాదారు మడుపల్లి రవిగుప్త హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఇదే సభలో వెయ్యి మంది పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా సికింద్రాబాద్ ఎల్ఐసి ఏజెన్సీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు రామస్వామి, మహాసభ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి కొత్త వెంకటేశ్వర్లు, అవోపా ప్రధాన కార్యదర్శి రవిగుప్త, కౌటికె ఆదిత్య తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త అనంత్ నకిరికంటి జన్మదినోత్సవం సందర్భంగా అభినందన సత్కార కార్యక్రమం కౌటికె విఠల్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రఖ్యాత భారతీయ జీవిత బీమా ఏజెంట్ కౌటికె విఠల్ తన పాలసీదారుల పట్ల గౌరవాన్ని చూపుతూ, వారి జన్మదినోత్సవాలను ప్రత్యేకమైన సామాజిక కార్యక్రమాలతో జరిపే పద్ధతిని అలవాటు చేసుకున్నారు. ఈ రోజు, తన సమీప పాలసీదారులలో ఒకరైన అనంత్ నకిరికంటి చందా శ్రీనివాస రావు జన్మదినోత్సవాన్ని 1000 మందికి సహపంక్తి భోజనాల నిర్వహణతో అత్యంత ఘనంగా జరిపారు.

## చరిత్ర ఉన్నంతకాలం పింగళి వెంకయ్య ఉంటారు

**-వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు**

**చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పింగళి వెంకయ్య చేసిన సేవ చిరస్మరణీయమని ఫిలిం సెన్సార్‌బోర్డు పూర్వ సభ్యుడు, వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు అన్నారు. గురువారం జాతీయ జెండా రూపకర్త స్వర్గీయ పింగళి వెంకయ్య మనుమడు జివిఎన్. నరసింహంను డాక్టర్ వంశీ రామరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య బంధువు కృష్ణ ప్రవీణ్ నివాసం వద్ద విలువైన కొన్ని పుస్తకాలను బహూకరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో నరసింహం సతీమణి జి.వి.ఎస్.లక్ష్మి, కోడలు లక్ష్మి ప్రసన్న, మనుమడు ప్రణవ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎన్నో విషయాలను పింగళి గారి గురించి పంచుకున్నారు. చరిత్ర ఉన్నంతకాలం పింగళి వెంకయ్య ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు.

## అద్భుతంగా సాగిన సినీ సంగీత విభావరి

**చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:** శ్రీసాయి సంగీతలహరి నిర్వహణలో గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ లోని కళాసుబ్బారావు కళావేదికలో 'సినీ సంగీత విభావరి' కార్యక్రమం జరిగింది. సంస్థ అధ్యక్షుడు ఎ.రామ్‌ప్రసాద్, శ్రీదేవి నిర్వహణలో జరిగింది. గాయనీ గాయకులు సంస్థ ఉపాధ్యక్షురాలు ఎం.శ్రీదేవి, నిర్వాహక కార్యదర్శి ఎ.రామ్‌రాజ్, కోశాధికారి డివిడి.నాగమణి, సంయుక్త కార్యదర్శి రాధారాణి, కె.సరోజ, ఎం.విజయలక్ష్మి, నాగరాజారావు, నాగేశ్వరరావు పర్యవేక్షించి అద్భుతంగా గానం చేశారు. రామ్‌ప్రసాద్, కరవొకే సహకారాన్ని జయశీల్ సంగీత అందించారు.

## విఖ్యాత నటుడు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు



కళావిఎస్.జనార్ధనమూర్తిని సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:** విఖ్యాత నటుడు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావుకు నివాళి గా ప్రముఖ సాంస్కృతిక సంస్థ అర్చన కల్చరల్ అసోసియేషన్ అధినేత అర్చన వెంకటేశ్వరరావు స్వరసారథ్యంలో గురువారం త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదిక పై 'చూపులు కలిసిన శుభ వేళ' శీర్షికన అక్కినేని నటించిన పలు చిత్రాల లోని పాటలను మధురంగా గానం చేశారు. అర్చన వెంకటేశ్వర రావు సహగాయని లలితతో పాటు పాడిన ఘంటసాల సుశీల యుగళ గీతాలు శ్రోతలను ముగ్ధులను చేశాయి. పిఎస్ఎస్.శేఖరుడు నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో నిశిజా రమణి, ఆర్.దమయంతి, శారద, చింతలపాటి మూర్తి, పిఎస్.శేఖర్ కూడా తమ గానం తో ఆకట్టుకున్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ అధికారి వి. సతీష్ పాల్గొని గాయని గాయకులను అభినందించారు. వై ప్రకాశరావు అధ్యక్షత వహించిన సభలో గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి తమ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘంటసాల తరువాత గాయకుడు బాలు

**చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:** శ్రీ రాగ భైరవి సంస్థ నిర్వహణ లో గురువారం రాత్రి శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై యువ గాయనీ గాయకులు నేటి సినిమా పాటలను పాడి శ్రోతలకు హుషారు కలిగించారు. విఖ్యాత గాయకుడు డాక్టర్ ఎస్.పీ. బాల సుబ్రహ్మణ్యం సహ గాయనులతో కలసి పాడిన పాటలను యువ గాయకులు ఉత్సాహంగా పాడి చలివా తావరణం లో వేడి పుట్టించారు. కామేష్ మాంధా , చంద్రమోళి, మనోజ్,భరత్, రాము, దిలావం, ఇందునయన, అనుపమ, ఆనంది, చంద్రిక, స్వప్న తదితరులు పాటల విందు చేశారు.



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద నేతాజీకి నివాళులర్పిస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్ తదితరులు



బోయిన్‌పల్లిలో నేతాజీకి నివాళులర్పిస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి,పాండు యాదవ్ తదితరులు



నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



సుభాష్ చంద్రబోస్‌కు నివాళులర్పిస్తున్న తెలంగాణ న్యాయవాదులు



సుభాష్ చంద్రబోస్‌కు నివాళులు అర్పిస్తున్న జంపన ప్రతాప్ తదితరులు

# నేతాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**సికింద్రాబాద్‌లో...**

**కంటోన్మెంట్,జనవరి 23 ప్రభాతవార్త:** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు లెక్క చేయకుండా బ్రిటీషు దేశస్తులను గడగడలాడించిన సుభాష్ చంద్రబోస్ అని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. నేతాజీ జయంతిని పురస్కరించుకొని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న నేతాజీ విగ్రహానికి మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికతో కలిసి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బానుక మల్లికార్జున్, పిట్ల నాగేశ్, జితేందర్, ప్రశాంత్, రామక్రిష్ణ, శంకర్,గౌరి శంకర్, నందికంటి రవి తదితరులు పాల్గొన్నారు.

**బోయిన్‌పల్లిలో..**

నేతాజీ జయంతిని పురస్కరించుకొని గురువారం బోయిన్ పల్లిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్‌లు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ రెడ్డి, విఠల్ యాదవ్, వెంకటేశ్ యాదవ్, ఓం ప్రకాశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.

**124 డివిజన్ లో..**

**కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 23, ప్రభాతవార్త :** భారతదేశ స్వాతంత్రం కొసం పోరాడిన భారతదేశ కీర్తి కిరీటం నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా గురువారం 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ సుభాష్ చంద్రబోస్ నగర్‌లో గల నేతాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలు మనందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, బోయాకిషన్, పోశెట్టి గౌడ్, అగ్రవాసు, ముజీబ్, షేక్ బీబీ, బషీర్, మజర్, మహేష్, రవీందర్, ఖలీమ్, నాగార్జున, కుమార్ పాల్గొన్నారు.

**రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

**ముషీరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** స్వతంత్ర సమర యోధుడు, బ్రిటిష్ వారిని తరిమి కొట్టటంలో కీలకపాత్ర పోషించిన గొప్ప పోరాట యోధుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అని రంగారెడ్డి జిల్లా అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై.కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.కృష్ణ, తెలంగాణ అడ్వకేట్స్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. గురువారం సుభాష్ చంద్రబోస్ 125వ జయంతి వేడుకలు బార్ అసోసియేషన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్స్ డి.మోహన్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యులు జి.రామారావు, బీసీ కమీషన్ మాజీ సభ్యులు సీహెచ్ ఉపేందర్, భిక్షపతి, గురవయ్య, జి.శ్రీకాంత్, మంత్రి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**బాగ్‌లింగంపల్లిలో ...**

**చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:** భారతదేశ చరిత్రపుటల్లో కీర్తికిరీటాల్లో నిలిచిపోయిన కొద్దిమంది నేతల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఒకరని వక్తలు కీర్తించారు. గురువారం బాగ్‌లింగంపల్లిలో పాలమూరు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.వెంకట స్వామి గౌడ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, సభ్యులు కొండారెడ్డి, బాలకృష్ణ, యాదయ్య, రఘునందన్ రెడ్డి, వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, బి.ఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్ జయదేవ్, స్కైలాబ్ బాబు, రాజ్ కుమార్, తదితరులు హాజరై సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయోద్యమంవైపు ప్రజలను ఆకర్షితులను చేసి బ్రిటీష్ వారికి సింహస్వప్నమై సుదీర్ఘ స్వాతంత్ర్యపోరాటంలో చురుకైన పాత్ర పోషించారన్నారు.

**నగర గ్రంథాలయ సంస్థలో**

అశోక్‌నగర్ నగర గ్రంథాలయ సంస్థ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గురువారం ఆ సంస్థ చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి పి. పద్మజ ఆ మహనీయుడి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళలర్పించారు.ఈ కార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కొక్కుల దేవేందర్, శివయ్య, బుచయ్య, సిటీ సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్ గ్రంథపాలకురాలు సుబ్బలక్ష్మి ౖ, సిటీ సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్ గ్రంథపాలకురాలు సీతామహాలక్ష్మి ౖ, యూనియన్ నాయకులు వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, ట్రెజరర్ రామ్మోహన్ అవినాష్ రావు, సుకేశ్ కుమార్, పివిఎం కృష్ణారెడ్డి తది తరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శి పద్మజ తదితరులు

**నేతాజీ నగర్‌లో..**

**కంటోన్మెంట్, జనవరి 23 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ న్యూ బోయిన్ పల్లి నేతాజీ నగర్‌లోని సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంప న ప్రతాప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంత రం నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి జంపన ప్రతాప్ పూలమాలలు వేసి నివాళులు అర్పించి,చిన్నారులకు బిస్కె ట్లు అందజేశారు. .ఈకార్యక్రమంలో సిరాజ్,వర ప్రసాద్, పవన్, ముఖేష్ యాదవ్, నాగయ్య, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

## విఎన్ఆర్ వీజేఐఈటిలో డిజిటల్ హ్యుమానిటీస్‌పై అంతర్జాతీయ సదస్సు

**నిజాంపేట్, జనవరి 23, ప్రభాతవార్త**

ప్రగతినగర్ లోని విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో డిజిటల్ హ్యుమానిటీస్ గురించి మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు రెండవరోజు కొనసాగుతుంది. కళలు, సామాజిక, విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాల దృక్కోణాల మేళవింపుగా మానవత కేంద్రంగా డిజిటల్ భవిష్యత్తు అన్న ఇతివృత్తంతో కళాశాలలోని ఆంగ్ల భాషా విభాగం నిర్వహించిన ఈ సదస్సులో మానవుల ఉనికి పై డిజిటల్ సాంకేతికతల ప్రభావం, సాంకేతికత ద్వారా మానవతకు జరగనున్న మేళ్ళ గురించి కీలకోపన్యాసాలు, చర్చాగోష్ఠులు, ప్లీనరీ ప్రసంగాలు జరగనున్నాయని సదస్సు కన్వీనర్, కళాశాలలో ఆంగ్లభాష సహాయాచార్యులు డా.వై.వి. సుధాదేవి తెలిపారు. ఈ సదస్సులో ఎస్ఆర్ఎచ్ విశ్వవిద్యాలయం బెర్లిన్ (జర్మనీ), మోనాష్ విశ్వవిద్యాలయం (ఆస్ట్రేలియా), యునెస్కో, ఐఐటి రోపార్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, ఇఫ్ఎల్ విశ్వవిద్యాలయం, ప్రెసిడెన్సీ విశ్వవిద్యాలయం, ఇంగ్లీష్ టీచర్స్ ఫోరమ్ భారత్ నుంచి నిపుణులు, విద్యావేత్తలు ప్రసంగించనున్నారని నిర్వాహకులు తెలిపారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచే కాక రష్యా, జర్మనీ, ఒమాన్, యూఏ ఇ, యూఎస్ఏ నుంచి పరిశోధకులు అయిదు విభాగాల్లో 200కి పైగా పరిశోధనాపత్రాలను సమర్పించారని, వాటిలో సుమారు 100 పత్రాలను సదస్సులో నివేదించడానికి స్వీకరించినట్టు డా.సుధాదేవి తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆచార్య డా. ప్రమోద్ కె. నాయర్ (యునెస్కో



అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న నిపుణులు, విద్యావేత్తలు

ఛెయిర్ ఇన్ వల్నరబిలిటీ స్టడీస్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం), ఆచార్య డా. కె.వెంకట్ రెడ్డి (ఇంగ్లీష్ టీచర్స్ ఫోరమ్ భారత్ అధ్యక్షులు), హిమజ శౌంఠి, అనిల్ (వి స్పార్కెల్ వెల్నెస్ సెంటర్ సహవ్యవస్థాపకులు), ఆచార్య డా.ఇందిర పి. సూర్యవంశీ (హిస్టరీ విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం), విజ్ఞానజ్యోతి సంస్థ ప్రధాన కార్యదర్శి కోడె దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చాగోష్టిలో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డా. ఎ.వి. గురవారెడ్డితో సహా కిమ్స్ కడిల్స్ నుంచి డా. శిల్పి రెడ్డి, సన్ ఆసుపత్రికి చెందిన డా.ఎ. నివేదిత సాయి చంద్ర పాల్గొని నేటి కాలంలో తెలిసీ తెలియని సలహాలు, నాటు వైద్యాలను ఖండించటానికి డిజిటల్ సాంకేతికత చాలా అవసరమవుతోందని, సాధారణ ప్రజలకి అవగాహన కలిగించటంలో మరింత సులభంగా అవగాహన కల్పించటంలో సాంకేతికత పోషిస్తున్న పాత్ర ప్రముఖమైనదని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ఆచార్య డా. ప్రమోద్ నాయర్ ,ఆచార్య డా. ఇందిర ,విజ్ఞానజ్యోతి ప్రధానకార్యదర్శి కోడె దుర్గాప్రసాద్ ,కళాశాల సంచాలకులు డా.ఎ.శుభానంద్రావు, డా.బి. చెన్నకేశవరావు, ఆచార్య డా.కె. నీలవేణి కూడా ప్రసంగించారు.

# నేతల దూషణలతో అదుపు తప్పిన హైదర్షాకోట్ "వార్డుసభ"

- ఒకరిపై మరొకరు అవినీతి ఆరోపణలు చేసుకున్న నేతలు
- నాయకుల అవినీతి చిట్టాను బయట పెడ్తాం : కృష్ణారెడ్డి
- అవినీతిని నిరూపిస్తే ఆస్తులు వదిలేసి వెళ్లిపోతాం : రాజేందర్‌రెడ్డి



హైదర్షాకోట్ వార్డు సభలో అవినీతి చేశారంటూ ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్న మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, కార్పోరేటర్ సంతోషిరెడ్డిలు.

**నార్సింగి, జనవరి 23 ప్రభాతవార్త :** అధికారుల అజమాయిషి కరువై బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో గురువారం జరిగిన వార్డుసభ అదుపు తప్పింది. నాయకులు ఒకరిపై మరొకరు అవినీతి ఆరోపణలు చేసుకోవడంతో ఒక్కసారిగా సభ పక్కదారి పట్టింది. సభా వేదికపై ఉన్న కమీషనర్ శరత్‌చంద్ర, నాయకులు వారిస్తున్నా నేతల మధ్య మాటల యుద్ధం ఆగలేదు. కొంత సమయం సభ అదుపు తప్పింది. పోలీసులు రంగప్రవేశం చేసి నేతలను కూర్చోబెట్టడంతో గొడవ సద్దుమణిగింది. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రజా ప్రతినిధులకు మాత్రమే సభా వేదికపై కూర్చునే అవకాశం ఉందని, ఇతరులు సభా వేదిక పైకి రావద్దని కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొనడంతో మాజీ సర్పంచ్ పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ వార్డు సభ్యులు, ఇతరులు వేదికకు ముందున్న కూర్చీల్లో కూర్చున్నారు. ఇంతలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డికి మాట్లాడాలని మైక్ ఇచ్చారు. దీంతో ఆయన మాట్లాడుతూ పదేళ్ల నిరంకుశ పాలనకు చరమగీతం పాడి ప్రజాపాలనను తెచ్చుకున్నామని, ఇప్పుడు సంక్షేమ ఫలాలు పేదలకు అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. వైఎస్సార్ పాలనను తలపించేలా సీఏం రేవంత్‌రెడ్డి పాలన చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉండి అవినీతికి పాల్పడిన నేతల చిట్టాను బయటకు తీస్తామని హెచ్చరించారు. దీంతో కార్పోరేటర్ సంతోషి రాజిరెడ్డి స్పందిస్తూ ఎవరు ఎంత అభివృద్ధి చేశారో? ఎంత అవినీతి చేశారో? గ్రామ ప్రజల ముందే చర్చిద్దామని చేయి చూపిస్తూ సవాల్ చేశారు. చేయి దించాలని కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతలో డిప్యూటీ మేయర్ పి.రాజేందర్‌రెడ్డి స్పందిస్తూ గత సర్పంచ్‌ల కాలంలో స్మశాన వాటికలో, రోడ్లు, ఇతర పనులలో ఎక్కడ ఎంతెంత అవినీతికి పాల్పడ్డారో మా వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని స్పష్టం చేశారు. మేము ఏ చిన్న తప్పుడు పనులు చేసినా ఆధారా లు బయట పెట్టాలని, అప్పుడు ఆస్తులన్నీ వదిలేసి వెళ్తామని సవాల్ చేశారు. నేతల వ్యక్తగత దూషణలతో సభ మొత్తం ఉత్కంఠభరితంగా మారింది. నేతలు వ్యక్తిగతంగా మాట్లాడడంతో పోలీసులు వచ్చి అడ్డుకున్నారు. దీంతో గొడవ సద్దుమణిగింది.

# కొరెమ్రులలోని భూములపై సిబిసిఐడిచే విచారణ జరిపించాలి

**-ఈటల రాజేందర్ అనుచరులతో కలిసి దాడి చేయడం సమంజసం కాదు**



సమావేశంలో మాట్లాడుతున్న రైతు చెరుకు నర్సింహాగౌడ్

**సైఫాబాద్, జనవరి 23 ప్రభాతవార్త:** కొర్రెములలోని 47.25 ఎకరాల భూమి తమదేనని, దీనిపైన ప్రభుత్వం సిబిసిఐడిచే విచారణ జరిపించాలని శ్రీహర్ష కన్‌స్ట్రక్షన్ భాగస్వాములు ఆలూరి వెంకటేష్, ఆలూరి విజయభాస్కర్ చెప్పారు. మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ తన అనుచరులతో కలిసి తమ భూమిలోకి వచ్చి అక్కడున్న వారిపై దాడి చేయడం సమంజసం కాదని వారన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని ఈ భూమికి రక్షణ కల్పించడంతోపాటు తమకు రక్షణ కల్పించాలని, దాడులు జరగకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతులు చెరుకు నర్సింహాగౌడ్, ఎన్.వెంకట నారాయణ, బి.సురేందర్‌రెడ్డితో కలిసి వారు మాట్లాడుతూ ఈ భూమి విషయంలో కొంత మంది రియల్ ఎస్టేట్ బ్రోకర్లు తప్పుదారి పట్టించారని, ఆయన వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని, తగిన సమయం ఇస్తే పూర్తి వివరాలను తెలియజేస్తామని, కోర్టు తీర్పులను కూడా ఆయన పరిశీంచాలని కోరారు. మెడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పోచారం మున్సిపాలిటి పరిధిలోని కొర్రెముల గ్రామంలోని సర్వే నంబర్లు 739, 740, 741, 742లో తమకు చెందిన 47.25 ఎకరాల భూమి ఉందని దాని ప్రక కనే సర్వే నెంబర్లు 743, 744, 745, 747 కు చెందిన వారిలో కొంతమంది తమ భూమిని కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. 2005లో తాము ఈ భూమిని కొనుగోలు చేయడం జరిగిందని, అయితే ఇప్పటి వరకు ఆ భూమిలో ఏలాంటి ప్లాట్లు చేయడం జరగలేదని, కాని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారు విమర్శించారు. సిబిసిఐడిచే ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపిస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని వారు స్పష్టం చేశారు.

## పేదిరిక నిర్మూలనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**- రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్**



వార్డుసభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్.

**నార్సింగి, జనవరి 23 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లోని 3,4,5,15,16 వార్డులకు సంబంధించిన "వార్డుసభ"ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాలను కమీషనర్ శరత్‌చంద్ర వినిపించారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల లబ్దిదారుల జాబితాను వార్డు అధికారులు చదివి వినిపించారు. అనంతరం ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్ ఇవ్వలేదన్నారు. వచ్చే జెండా పండగ తరువాత ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం మేయర్ లత ప్రేమ్‌గౌడ్ మాట్లాడుతూ అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించే బాధ్యతను ప్రజాప్రతినిధులం తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, కౌన్సిలర్లు సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పుష్ప శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పూలపల్లి కృష్ణారెడ్డి, నాయకులు రాంప్రసాద్, మద్దెల ప్రేమ్‌గౌడ్, టింకురెడ్డి, విష్ణు, లక్ష్మణ్‌లతో పాటు వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

## సన్న శ్రీశైలం యాదవ్ ఆధ్యక్షతన వార్డు సభలు



దరఖాస్తులు స్వీకరిస్తున్న సన్న శ్రీశైలం యాదవ్

**కొంపల్లి, జనవరి 23, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదేశముల మేరకు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సన్న శ్రీశైలం యాదవ్ ఆధ్యక్షతన వార్డు సభలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమీషనర్ కె.శ్రీహరి ప్రభుత్వ మార్గదర్శకాలను వార్డు ప్రజలకు వివరించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దరఖాస్తు దారుల జాబితాన్ని చదివి వినిపించారు. జాబితాలో లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. నేడు 13,15,17 వార్డుల లో ఉదయం 9:00 గంటల నుండి 12:00 గంటల వరకు అలాగే మధ్యాహనం 2:00 గంటల నుండి 05:00 గంటల వరకు 14,16,18వార్డుల యందు వార్డు సభలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ రత్లావత్ గంగయ్య నాయక్, స్థానిక కౌన్సిలర్లు సన్న రవి యాదవ్, బైరి సరిత, చింతల లక్ష్మీ, చింతల రవీంధర్, డప్పు కిరణ్ కుమార్, ప్రజలు, మున్సిపాల్ అధికారులు పాల్గొన్నారు.

## చిక్కడపల్లి శ్రీవారి ఆలయం హుండి ఆదాయం రూ.30లక్షల13వేల405

**-వెంకన్న హుండిలో విదేశీ కరెన్సీ**

**చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:** చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి హుండి లెక్కింపు గురువారం జరిగింది. మొత్తం 98రోజులకుగాను ఆలయానికి రూ.30లక్షల 13వేల405 ఆదాయం లభించింది. ఆలయం వ్యవస్థాపక వంశీయుడు జి.రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు జి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో ఎస్.అన్నపూర్ణ, ఇన్‌స్పెక్టర్ బి.సురేఖ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో నోట్లు రూ.28లక్షల81వేల449 కాగా, కాయిన్స్ రూపేణ రూ.లక్ష31వేల956, విదేశీ నగదులో భాగంగా ఆస్ట్రేలియా కరెన్సీ 10, 10 యుకే పౌండ్లు, ఐదు రియాద్, ఖతార్ రియాద్ ఒకటి అజ్ఞాతభక్తులు హుండిలో వేశారు. దేవాలయం అభివృద్ధి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆలయం నిర్వాహకులు కోరారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, దేవాలయం సిబ్బంది తదితరులు లెక్కింపులో పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ దేవాలయాన్ని సందర్శించిన సిఐ నరసింహ



సీఐ నరసింహను శాలువాతో సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు

**జగద్గిరిగుట్ట, జనవరి 23, ప్రభాతవార్త**

జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సీఐ నరసింహ ఆధ్వర్యంలో గురువారం షిర్డీహిల్స్‌లోని శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయం సందర్శించడం జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోమని గతంలో ఆలక కమిటీ సభ్యులకు సూచించారు. ఈ మేరకు షిరిడి హిల్స్ కాలనీ వారి సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా సీఐ నరసింహ చుట్టుపక్కల బస్తి ప్రజల భద్రత కొరకు ప్రధాన చౌరస్తాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రధాన చౌరస్తాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోమని తెలిపారు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ తరపున కూడా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులని అభినందించడం జరిగింది

## ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హెబ్రోన్ చర్చ్‌లో ఆధిపత్య పోరు

**-గోల్కొండ చౌరస్తాలోని ప్రముఖ హెబ్రోన్ చేర్చి వద్ద ఉద్రిక్తత**

**-పోలీసుల సమక్షంలో ఇరువర్గాల మధ్య చర్చలు**

**చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హెబ్రోన్ చర్చ్‌లో ఆధిపత్య పోరు మళ్లీ రాజుకుంది. గురువారం సాయంత్రం హెబ్రోన్ చర్చ్ కార్యదర్శి రాగి పీటరాచారి తన అనుచర వర్గంతో చర్చ్‌లోపలికి రావడంతో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. తనకు కోర్టు నుంచి ఆర్డర్ ఉందని, ఎట్టిపరిస్థితుల్లోను చర్చ్ గేటుకు తాళం వేసి తీయకపోవడంతో మరింత ఆందోళనకరపరిస్థితులు ఏర్పడ్డాయి. చర్చిలో లోపల ఉన్న వారిపై దౌర్జన్యంగా బయటికి వెళ్లగొట్టి చర్చి గేటుకు తాళం వేశారు. హెబ్రోన్ చర్చ్‌కు సంబంధించిన మరో గ్రూపు వారు పెద్ద ఎత్తున చర్చ్ ప్రాంగానికి చేరుకోవడంతో విషయం తెలుసుకున్న చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేశ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ ఎల్.రాజునాయక్ సిబ్బందితో చర్చ్ ప్రాంగణానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు యత్నించారు. కాగా పోలీసులు గేటుకు వేసిన తాళం తీయాలని వీరాచారిని కోరినా కూడా తీయబోనని మొండికేశారు. తనకు న్యాయస్థానం నుంచి ఆర్డర్ ఉందని, ఎట్టిపరిస్థితుల్లో గేటు తాళం తీయని మొండికేశారు. ఇరువర్గాలను సమస్యను పరిస్థితి శాంతి యుత మార్గంలో పరిష్కరించేందుకు తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ రంగంలోకి దిగారు. ఇరువర్గాలతో చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌లో ప్రస్తుతం చర్చలు జరుపుతున్నారు. యువజన కాంగ్రెస్ నేత అరవింద్‌కుమార్ యాదవ్‌తో పాటు ఇతర క్రిస్టియన్ ప్రముఖులు చర్చ్ ప్రాంగణానికి చేరుకున్నారు.

## భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత నేతాజీదే : మాధవరం కాంతారావు

**కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 23, ప్రభాతవార్త:** భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత నేతాజీదేనని, స్వాతంత్ర పోరాటం అహింసా మార్గంలోనే కాదు వీర మార్గంలోనూ తెల్లవారిపై పోరాడుదామని పిలుపిచ్చిన మహావీరుడని కూకట్పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు కొనియాడారు. గురువారం అసెంబ్లీ పరిధిలోని జనతా నగర్ నందు బిజెపి సీనియర్ నాయకులు యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంతారావు హాజరై నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మూసాపేట్ డివిజన్ మాజీ అధ్యక్షులు, జిల్లా కన్వీనర్ ఈగల సాయి, బిజెపి నాయకులు కిరణ్, కిషోర్ నేతాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 25న దక్కన్ బ్రహ్మ సమాజ్ మందిరం శతాబ్ది ఉత్సవాలు

**సైఫాబాద్, జనవరి 23 ప్రభాతవార్త:** హనుమాన్ టిక్డీలోని హైదరాబాద్ దక్కన్ బ్రహ్మ సమాజ్ మందిరం శతాబ్ది ఉత్సవాలు ఈ నెల 25వ తేదీన బ్రహ్మ మందిరంలో జరుగుతాయని మందిరం అధ్యక్షుడు చల్లా కేశవ్‌చంద్ తెలిపారు. ఈ మేరకు గురువారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా హైకోర్టు సీనియర్ న్యాయవాది డాక్టర్ యారగడ్డ పద్మావతి పాల్గొంటారని, గౌరవ అతిథిగా అమెరికా, మేరీలాండ్‌లోని సెడార్ లేన్ యూనిటేరియన్ యూనివర్సిల్ కాంగ్రెషన్ సీనియర్ మినిస్టర్ రెవరెండ్ అభిప్రకాశ్, బ్రహ్మ సమాజ్ ఆచారు య్యలు బందా రవిశంకర్ పాల్గొంటారని, అలాగే సమాజ్ సీనియర్ సభ్యులు సి.మదన్‌మోహన్ ఈ బ్రహ్మ మందిరం చరిత్ర గురించి, దాని సామాజిక ప్రాముఖ్యత గురించి వివరిస్తారని చెప్పారు. ఇప్పటి వరకు దక్కన్ సమాజ్ నిర్వహిస్తున్న వివిధ సంఘ సేవా కార్యక్రమాల గురించి, ఇందులో పాల్గొనడానికి వస్తున్న యువత పాత్ర గురించి శ్రావ్యవేమ ఆహుతలకు వివరిస్తారని ఆయన తెలిపారు. బ్రహ్మ సమాజ్ నిర్వహించిన వ్యాసరచన పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులలో విజేతలకు ఈ సభలో బహుమతులు ప్రదానం జరుగుతుందని, సమాజ్ కార్యదర్శి అజయ్‌గౌతమ్ చెప్పారు.

## సమస్యల పరిష్కార దిశగా అభివృద్ధి పనులు : కార్పొరేటర్



సి.సి.రోడ్డు నిర్మాణపు పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి.

**వనస్థలిపురం. జనవరి. 23. ప్రభాతవార్త.**
బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీ ఫేస్ 2 లో 23 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ....కాలనీలో త్వరలోనే ఒకటొకటిగా ప్రతి అభివృద్ధి మరియు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, చిగురింత సికిందర్ రెడ్డి, బాకారం నరసింహారెడ్డి, కల్లు విష్ణువర్ధన్ రెడ్డి, మెందు పురుషోత్తం రెడ్డి, గోలి ప్రభాకర్ రెడ్డి, గోలి సంజీవరెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రవచన సప్తహ మహోత్సవం

**వనస్థలిపురం. జనవరి. 23. ప్రభాతవార్త**
వనస్థలిపురం శ్రీకృష్ణదేవరాయ నగర్లో ఉన్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో వనస్థలిపురం భక్త సమాజంలో తిరుమల తిరుపతి దేవస్థానం,హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త సారధ్యంలో కార్యక్రమం ప్రవచన సప్తహ మహోత్సవం నాల్గవ రోజు సా.6.గంటలకు కార్యక్రమం "భక్త ప్రహ్లాద " శ్రీ పినాకపాణి శర్మగారి ప్రవచనం తో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి దేవస్థానం తరపున కార్యదర్శి జానకి రామారావు , రఘురాం ,జాయింట్ సెక్రెటరీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం కార్యవర్గం తరపున ప్రవచన కర్తను పుష్ప మాలతో అలంకరించి , వచ్చిన భక్తుల సమక్షంలో సన్మానించి ప్రవచన కార్యక్రమం ప్రారంభించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు , అన్నమరాజు ప్రభకరరావుగారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా దేవాలయం తరఫున కార్యవర్గ సంఘం సభ్యులు తెలియజేశారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కిషన్**



**తుర్కయంజాల్ జనవరి 23, ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు, స్వచ్ఛ ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో గురువారం తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మున్సిపల్ యూనియన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి కిషన్ మాట్లాడుతూ....తుర్కయంజాల్ మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభా విస్తరిస్తున్న కొత్త కాలనీల్లో తగిన సిబ్బంది లేరు అనే కారణం చేత ఇటీవల గత రెండు సంవత్సరాలుగా హరితహారం పేరుతో అదేవిధంగా ప్రైవేట్ కాంట్రాక్ట్ పేరుతో సుమారు 40 నుండి 50 మంది కార్మికులను తీసుకొని వారితో స్వీపర్లుగా కామాటీలుగా డ్రైవర్లుగా వాటర్ మెన్స్ గా ఎలక్ట్రీషియన్లుగా పనులు చేయించుకుంటున్నారు కానీ వేతనాలు మాత్రం రెగ్యులర్ కార్మికులకు ఇస్తున్న మాదిరిగా ఇవ్వడం లేదని కావున రేపు తుర్కయంజాల్ మున్సిపాలిటీ చివరి కౌన్సిల్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో కమిషనర్ గారు మున్సిపల్ చైర్ పర్సన్ ప్రత్యేక రూపొందించి వీరిని రెగ్యులర్ కార్మికుల కోవలోకి తీసుకోవాలని వీరికి తగిన న్యాయం చేయాలని కమిషనర్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తుర్కయంజాల్ మున్సిపాలిటీ నాయకులు మండల సత్యనారాయణ నక్కమల్ల యాదగిరి స్వచ్ ఆటో కార్మిక సంఘం నాయకులు రామకృష్ణ సిద్దు జహంగీర్ సీతారాములు సతీష్ లలిత రాజు తదితరులు పాల్గొన్నారు

## మల్కాజిగిరి డివిజన్లో ఎమ్మెల్యే పర్యటన



**మల్కాజిగిరి జనవరి 23, ప్రభాతవార్త :**
మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని విష్ణుపురి ఎక్స్ టెన్షన్లో అధికారులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చొరవతో విష్ణుపురి ఎక్స్ టెన్షన్లో ఒక్క కోటి అయిదు లక్షల వ్యయంతో బాక్స్ డ్రైన్ త్వరలోనే ఏర్పాటు కానున్న సందర్భంగా అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా నియోజకవర్గ పరిధిలోని జరగవలసిన అభివృద్ధి పనులను మంజూరు చేయించాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామని, దాని ఫలితంగానే ఇప్పుడు కోటి అయిదు లక్షల బాక్స్ డ్రైన్ పనులు జరుతున్నాయని, ఇక పై అన్ని పనులను ప్రారంభించుకునే విధంగా ప్రణాళికతో ముందుకు సాగుతామని, ప్రభుత్వంలో నిధుల కొరతతో పనుల్లో జాప్యం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఈ.ఈ. మహేష్. మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, మురుగేశ్ , సతీష్,రాములు, రవీందర్, వేణు యాదవ్, శ్రీకాంత్, సురేష్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, వి.వి.ఎస్.ఎన్ శర్మ తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య పరిరక్షణకు వ్యాయామం తప్పనిసరి : కార్పొరేటర్



ఓపెన్ జిమ్ను ప్రారంభించిన అనంతరం చిన్నారులతో కార్పొరేటర్ రాజశేఖర్రెడ్డి

**సైదాబాద్, జనవరి 23 ప్రభాతవార్త :**
ఆరోగ్యపరిరక్షణ విషయంలో ప్రతి ఒక్కరు తగిన అవగాహన కలిగి ఉండాలని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని అధికారినగర్లో రూ.10లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ను ప్రారంభించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటలు, చక్కటి ఆరోగ్యాన్ని కలిగి ఉండడం చాలా ముఖ్యమని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఓపెన్ జిమ్లను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కందికంటి శ్రీధర్గౌడ్, గౌస్, మహేశ్వరి, నరేష్, భాను, శివ, వినోద్, మైసయ్య, దశరథ్, మహేందర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి : ఆర్టీఓ లెక్కల కిష్టయ్య



ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్టీఓ లెక్కల కృష్ణయ్య, ఎంవిఐ లు రమేష్ బాబు, అమర్ నాథ్ తదితరులు

**మలక్ పేట, జనవరి 23, ప్రభాతవార్త:** రోడ్డు నియమ, నిబంధన పాటిస్తూ వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని మలక్ పేట ఆర్టీఓ లెక్కల కిష్టయ్య పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని ఆర్టీఓ లెక్కల కిష్టయ్య ఆధ్వర్యంలో మోటార్ డ్రైవింగ్ స్కూల్ కారు నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు పెద్ద ఎత్తున కార్ల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు నియమ, నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. రోడ్డు నియమ నిబంధనల ప్రాముఖ్యత గురించి మోటార్ డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులకు వివరించారు. డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు వాహనాలను నేర్చుకోవడానికి వచ్చే వాహనదారులకు అత్యుత్తమ శిక్షణ ఇవ్వాలని, రోడ్డు నియమ నిబంధన గురించి వాహనదారులకు వివరించాలని కోరారు. కార్లు నడిపేవారు సీటు బెల్టులను ధరించాలని, సీటు బెల్టుల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లను ధరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ లు అమర్ నాద్ ,నరేంద్ర పాల్ సింగ్, రమేష్ బాబు, రాధిక, బలరాం, ఏఎంవిఐ లు అనిల్ , మధుసూదన్ రెడ్డి, అష్రఫ్ ఖాన్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎస్ సదన్లో అభివృద్ధి పనుల బిల్లులపై సమగ్ర విచారణ జరిపించాలి : కార్పొరేటర్ శ్వేత మధుకర్రెడ్డి



నాలా నిర్మాణ పనులపై అధికారులను ప్రశ్నిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్రెడ్డి

**సైదాబాద్, జనవరి 23 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్లో జరిగిన అభివృద్ధి పనుల బిల్లులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని డిఎస్నగర్లో దాదాపు ఏడాదిన్నర క్రితం సుమారు రూ.90లక్షల వ్యయంతో ప్రారంభించిన నాలా నిర్మాణ పనులను గురువారం ఇఇ ఏకాంబరం, ఎఇలు శిరీష, అన్వారిలతో కలిసి పరిశీలించారు. పనుల్లో పురోగతి ఎందుకు లేదని అధికారులను నిలదీశారు. అనంతరం కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ పనులు ప్రారంభించి ఏడాదిన్నర కావస్తున్నా ఇప్పటి వరకు కనీసం అయిదు శాతం పని కూడా జరుగలేదన్నారు. నాలా నిర్మాణం గురించి అధికారులకు ఎన్నిసార్లు అడిగినా సరైన సమాధానం ఇవ్వడం లేదని, పని జరుగకముందే సదరు కాంట్రాక్టర్ బిల్స్ తీసుకున్నారేమోనన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. డివిజన్లో ఇప్పటి వరకు జరిగిన పనుల బిల్స్పై కూడా కార్పొరేటర్ సందేహం వ్యక్తం చేస్తూ గతంలో జరిగిన పనుల బిల్స్పై పూర్తి స్థాయిలో ఉన్నతాధికారులు విచారణ చేయాల్సిన అవసరముందన్నారు. దీనిపై జిహెచ్ఎంసి కమీషనర్ వెంటనే స్పందించి తగిన విచారణ జరిపించాలని కార్పొరేటర్ కోరారు.

**నిధుల మంజూరిలో పక్షపాతం..**
ఐఎస్ సదన్ డివిజన్లో అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయడంలో అధికారులు పక్షపాతం చూపుతున్నారని కార్పొరేటర్ శ్వేత ఆరోపించారు. యాకుత్పుర నియోజకవర్గంలోని కొన్ని డివిజన్కు అధిక నిధులు కేటాయిస్తూ బస్తీలు, పేదలు ఎక్కువగా ఉండే ఐఎస్ సదన్కు మాత్రం నిధులను కేటాయించడం లేదన్నారు. ఐఎస్ సదన్కు నిధులను కేటాయించాలని అడిగితే నిధుల కొరత ఉందని చెబుతున్న అధికారులు, ఇతర డివిజన్లకు నిధులు ఎలా కేటాయిస్తున్నారని కార్పొరేటర్ ప్రశ్నించారు. అధికారులు తమ తీరును ఇప్పటికైనా మార్చుకోకపోతే జిహెచ్ఎంసి కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని కార్పొరేటర్ శ్వేత హెచ్చరించారు.

# మీర్పేట్ కార్పొరేషన్లో అభివృద్ధి పనులకు శ్రీకారం



అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సబితా ఇంద్రారెడ్డి: చిత్రంలో మీర్పేట్ మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి తదితరులు

**సరూర్నగర్, జనవరి 23 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో రూ.4.42 కోట్ల విలువ చేసే వివిధ అభివృద్ధి పనులకు గురువారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి మేయర్ ముదావత్ దుర్గ దీప్లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, స్థానిక కార్పొరేటర్లతో కలిసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా 1, 2, 4, 15, 16, 20, 39, 40, 41 డివిజన్లలో పర్యటించిన ఆమె రోడ్లు, యుజిడిలు తదితర అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్రెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ఎనుగుల అనిల్ యాదవ్, బొక్క రాజేందర్రెడ్డి, సిద్దాల పద్మ అంజయ్య, మాదరి సురేఖ రమేష్, గడ్డమీది రేఖ లక్ష్మణ్ ముదిరాజ్, ఉయ్యాల నవీన్గౌడ్, సిద్దాల లావణ్య బీరప్ప, దొమలపల్లి ధనలక్ష్మి రాజ్కుమార్, కో-ఆప్షన్ సభ్యుడు పల్లె జంగయ్యగౌడ్లతో పాటు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జెలావత్ శ్రీనివాస్ నాయక్, నాయకులు మేకల యాదగిరి, బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్, చింతపట్ల జ్ఞానేశ్వరచారి, సుర్వి లతా శేఖర్గౌడ్, డిఇఇ వెంకన్న, ఎఇఇ శ్రీనివాసులు, కాలనీ సంఘాల నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సిఐ లక్ష్మి మాధవి తదితరులు

**ఉప్పల్, జనవరి 23 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మి మాధవి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం రామంతాపూర్లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలపై ప్రయాణిస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా వాహనదారులకు సీటు బెల్ట్ ధరించడం, హెల్మెట్ ధరించడం, నిబంధనలు పాటించడంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. క్యాబ్ డ్రైవర్లు సీటు బెల్ట్ ధరించాలని, వాహనదారులు నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాచకొండ పోలీస్ కమిషనరేట్ 6వ స్పోర్ట్స్ మీట్



సెకండ్ ప్రైజ్ సాధించిన సీఐ శివశంకర్ అభినందిస్తున్న దృశ్యం

**నేరేడ్మెట్, జనవరి 23 ప్రభాతవార్త :** రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహిస్తున్న 6వ వార్షిక స్పోర్ట్స్ మీట్ లో 4 100 రిలేలో విభాగంలో నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ కు చెందిన శివశంకర్ పాల్గొని ద్వితీయ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా నేరేడ్మెట్ సీఐ శివశంకర్ ను అభినందించి సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడల్లో పాల్గొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

### అనుమానాస్పదస్థితిలో హోమియో వైద్య విద్యార్థి అదృశ్యం

**ఉప్పల్, జనవరి 23 ప్రభాతవార్త :** అనుమానాస్పదస్థితిలో ఒక వైద్య విద్యార్థి అదృశ్యమైన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ రఘురామ్ తెలిపిన వివరాల ప్రకారం.. అదిలాబాద్ జిల్లా కొత్తగూడకు చెందిన చవాన్ పండిత్ కుమారుడు చౌహాన్ సాయికిరణ్ (22) రామంతాపూర్లోని జెఎస్పిఎస్ హోమియోపతి కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అయితే ఈనెల 11వ తేదిన సంక్రాంతి సెలవుల సందర్భంగా స్వగ్రామానికి వెళ్లి తిరిగి ఈనెల 21న రామంతాపూర్కు వచ్చినట్లు తెలిపారు. కళాశాల ఎదురుగా ఉన్న హస్టల్లో ఉండేవాడని, తండ్రి హస్టల్లో చేర్పించి వెళ్లిపోగా అప్పటి నుంచి కనిపించకుండా పోయినట్లు తెలిపారు. అతని సెల్పోన్ సైతం స్విచ్ఆఫ్ చేసి ఉందని, పలు ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదని ఎస్ఐ రఘురామ్ తెలిపారు. ఆచూకి తెలిసిన వారు ఉప్పల్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థి దశలోనే నైపుణ్యాన్ని వెతికి తీయాలి : ఎమ్మెల్యే



సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజశేఖర్రెడ్డి తదితరులు

**నేరేడ్మెట్, జనవరి 23 ప్రభాతవార్త :** విద్యార్థులు తమకు నైపుణ్యం ఉన్న రంగంలో రాణించినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రశాంత్ నగర్ లోని ఫ్రొబెల్స్ గార్డెన్ ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్యం ఇందుమతి, వినూతన, వికాసిత ఆధ్వర్యంలో జరుగుతున్న సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు తమకు నైపుణ్య ఉన్న రంగాల్లో రాణించే విధంగా పాఠశాల యజమాన్యం చర్యలు తీసుకోవాలని సూచించారు. సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల ని ఎమ్మెల్యే ప్రసంశించారు. కార్యక్రమం లో కార్పొరేటర్ మురుగేష్, మల్లికార్జున, శ్రీను పాల్గొన్నారు.

### మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముదిరాజ్ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ

**సరూర్నగర్, జనవరి 23 ప్రభాతవార్త:** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముదిరాజ్ మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ గురువారం జరిగింది. స్థానిక 40వ డివిజన్లో ముదిరాజ్ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ముదిరాజ్ మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహాసభ అధ్యక్షుడు పులకరం శివశంకర్ ముదిరాజ్, అలగోని కుమార్, గడ్డమీది లక్ష్మణ్ ముదిరాజ్, బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్, దయానంద్ ముదిరాజ్, బండ్ల అంజన్కుమార్ ముదిరాజ్, రాధాకృష్ణ ముదిరాజ్, సాయం శ్రీకాంత్ ముదిరాజ్, మేకల కృష్ణ ముదిరాజ్లతో పాటు పలువురు ముదిరాజ్లు పాల్గొన్నారు.

### నేరేడ్మెట్లో ఇద్దరు యువతుల అదృశ్యం

**నేరేడ్మెట్, జనవరి 23 ప్రభాతవార్త :** ఒకరు ఉద్యోగం కోసమని, మరొకరు ఫ్రెండ్ ఇంటికి వెళ్తొస్తానని చెప్పిన ఇద్దరు యువతులు అదృశ్యమైన సంఘటన నేరేడ్మెట్ పోలీస్స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓల్డ్ సఫిల్ గూడ దర్గా వద్ద నివాసముండే చెన్నయ్య కూతురు శాంతి కుమారి (20) స్థానికంగా ఉండే బట్టల దుకాణం లో పని చేస్తూ తల్లిదండ్రులతో కలిసి ఉంటుంది. ఈనెల 22వ తేదీనా మధ్యాహ్నాం మూడు గంటల సమయంలో పనికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చేతన కుటుంబ సభ్యులు పోలీసుల ఫిర్యాదు చేశారు. నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జే జే నగర్ లో నివసించే కళ్యాణి (21) ఈ నెల 6వ తేదీన ఉదయం 10 గంటలకు తన స్నేహితురాలని కలిసి వస్తానని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు తెలిసిన, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు నేరేడ్మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అల్మాస్గూడ స్మశానవాటికలో షెడ్డు ప్రారంభం



స్మశానవాటికలో షెడ్డును ప్రారంభిస్తున్న రామిడి ప్రతాప్రెడ్డి

**సరూర్నగర్, జనవరి 23 ప్రభాతవార్త:** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని అల్మాస్గూడ గ్రామ స్మశానవాటికలో స్థానిక మాజీ సర్పంచ్, కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి తన మాతృమూర్తి స్వర్గీయ రామిడి కళావతి జ్ఞాపకార్థం నిర్మించిన షెడ్డును గురువారం ఆమె వర్ధంతి సందర్భంగా ప్రారంభించారు. రాంరెడ్డి తన తల్లి స్మారకార్థం అల్మాస్గూడ పరిధిలో ఇప్పటికే చాలా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అయితే తల్లి 17వ వర్ధంతి సందర్భంగా నిర్మించిన స్మశానవాటిక షెడ్డును తన తండ్రి రామిడి ప్రతాప్రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం నాదర్గుల్లోని మాతృదేవోభవ అనాధాశ్రమంలో తన మాతృమూర్తి పేరిట మూడు క్వింటాళ్ళ బియ్యం అందజేసి అక్కడి అనాధలు, అభాగ్యులకు విశేష అన్నదానం చేశారు.

## బడంగ్పేట్ కార్పొరేషన్లో ప్రజాపాలన వార్డు సభలు



ప్రజాపాలన వార్డు సభలో మాట్లాడుతున్న బడంగ్పేట్ మేయర్ పారిజాత

**సరూర్నగర్, జనవరి 23 ప్రభాతవార్త:** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని 6, 7, 8, 9, 10, 19, 27, 31 డివిజన్లలో గురువారం మూడవ రోజు ప్రజాపాలన వార్డు సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ప్రజల నుండి రేషన్కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారు. పథకాల కోసం దరఖాస్తు చేసుకోని వారు కార్పొరేషన్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ కౌంటర్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కమీషనర్ పి.సరస్వతి, స్థానిక కార్పొరేటర్లు, పలువురు అధికారులు, సిబ్బంది, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే పకడ్బందీగా చేపట్టాలి : గీత



చిలుకానగర్లో ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, జనవరి 23 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్లో ఇంటింటి సర్వే పకడ్బందీగా చేపట్టాలని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం చిలుకానగర్ డివిజన్లోని పలు ప్రాంతాల్లో ఇంటింటి సర్వేను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇంటింటి సర్వే చేపడుతున్న సిబ్బంది లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, సర్వే చేసే సిబ్బంది లిస్ట్లో ఉన్న ప్రతి ఇంటిని సందర్శించాలని సూచించారు. సర్వేలో అవకతవకలు లేకుండా చూడాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులకి అందించాలి : బిజెపి



ఉప్పల్ డిప్యూటి కమిషనర్ అంజనేయులుకు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నేతలు

**ఉప్పల్, జనవరి 23 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలో ప్రభుత్వ పథకాల అమలు విషయంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని పలువురు బిజెపి నేతలు సూచించారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ డిప్యూటి కమిషనర్ అంజనేయులును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి డివిజన్ అధ్యక్షుడు రెడ్డిగారి దేవేందర్రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మహంకాళి లక్ష్మణ్, రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, ఏసూరి యాదగిరి, రెవల్లి రాజు, సింగారం కార్తీక్, వర్కల రాజేందర్గౌడ్, తీగ విఠల్రావు, గొరిగె వెంకటేష్, బోరంపేట మురళీ, నవీన్గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలు విషయంలో అధికారులు పారదర్శకంగా వ్యవహించాలని, ఇంటింటి సర్వేలో అవకతవకలు లేకుండా చూడాలని కోరారు. రేషన్కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అర్హులకు దక్కేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి



నేతాజీకి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్, నాయకులు

**హయత్నగర్, జనవరి 23 ప్రభాతవార్త:** స్వాతంత్ర పోరాటంలో అత్యంత కీలక పాత్ర పోషించిన నేతాజీ సుభాష్చంద్రబోస్ను యువతకు ఆదర్శనీయుడని హయత్నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్రెడ్డి అన్నారు. సుభాష్చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని హయత్నగర్లో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బండారి భాస్కర్, ఉగాది ఎల్లప్ప, పాండాల శ్రీధర్, పారందమహేష్, గోవిందాచారి, బొడ్డుపల్లి జనార్ధన్, ఎర్రశ్రీకాంత్ పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న విజయరంగ

**ఎల్.బి.నగర్, జనవరి 23 ప్రభాతవార్త:** విద్యార్థి దశమించే క్రీడాకారులతో చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని లయన్స్క్లబ్ హెల్త్ క్యాంప్ జిల్లా చైర్మన్ డాక్టర్ బి.విజయరంగా పేర్కొన్నారు. గత డిసెంబర్ నెలలో కర్లింగ్ అనే కొత్త ఆటగాళ్ళను ప్రోత్సహించిన టీం ఘన విజయం సాధించిన సందర్భంగా వారిని గురువారం ఆయన ప్రోత్సాహక బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో నిర్వహించిన జాతీయ కర్లింగ్ పోటీలలో 18 రాష్ట్రాలు పోటీపడ్డాయని తెలిపారు. ఆ పోటీలలో తెలంగాణ టీం క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శనతో రజక పథకాన్ని సాధించారని అన్నారు. లయన్స్క్లబ్ అఫ్ హైదరాబాద్ కొత్తపేట తరపున వసంత, మాధురి, కోచ్కు శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి : సబిత



కమిషనర్ తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

**ఎల్.బి.నగర్, జనవరి 23 ప్రభాతవార్త:** అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కమిషనర్ను గురువారం నగర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి సబితాఇంద్రారెడ్డి అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఆర్కెపురం, సరూర్నగర్ డివిజన్లలో 23 అభివృద్ధి పనులకు అవసరమైన రూ.12.28 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. జీహెచ్ఎంసి పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లతో కలిసి కమిషనర్తో భేటి అయినట్లు ఆమె తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో భాగంగా నిధుల కేటాయింపు జరగాలని సూచించారు.

## అర్హులందరికీ పథకాలు అమలు చేయాలి : పవన్



మాదవరెడ్డితో మాట్లాడుతున్న పవన్కుమార్

**ఎల్.బి.నగర్, జనవరి 23 ప్రభాతవార్త:** అర్హులందరికీ ప్రభుత్వ పథకాల అమలు చేయాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకుడి పవన్ కుమార్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లబ్ధిదారుల సర్వేలు నిర్వహిస్తుండడంతో గురువారం కొత్తపేట డివిజన్ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ నాయికోటి పవన్కుమార్ పర్యటించి డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లు, రేషన్కార్డు లబ్ధిదారుల తదితర అంశాలపై వార్డు ఇంచార్జ్ మాధవరెడ్డితో చర్చించారు. ఇందిరమ్మ ఇండ్లు 6,600 వరకు లబ్ధిదారుల జాబితాలు వచ్చాయని, వాటిలో 3.600 వరకు సర్వేలు నిర్వహించడం జరిగిందని కార్పొరేటర్కు వివరించారు. మిగతా 3 వేల మంది లబ్ధిదారుల వెరిఫికేషన్ త్వరలో పూర్తి చేస్తామన్నారు. నూతన రేషన్కార్డుల లిస్టులు వచ్చాయని వెరిఫికేషన్ అసాగుతుందని కార్పొరేటర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్తపేట డివిజన్ పరిధిలో పేద ప్రజలు ఉన్నారని అర్హులైన ప్రతిఒక్కరికి ఇల్లు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. రేషన్కార్డు లేక అర్హులైన వారు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అర్హులైనటువంటి వారికి రేషన్కార్డులు మంజూరు చేయాలని కోరారు. అధికారులు హరిప్రసాద్, సహదేవ్, శివతో పాటు రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ఎలిమినేటి జంగారెడ్డి, నాయకులు మంచి రాజేష్కుమార్, సత్యనారాయణ, నిరంకి రవి, తోట మహేందర్యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తిచేసి సమస్యలను పరిష్కరిస్తాం



సీసీరోడ్డును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

**హయత్నగర్, జనవరి 23 ప్రభాతవార్త :** సమస్యల తీవ్రతను బట్టి ప్రణాళిక బద్ధంగా నిధులను కేటాయిస్తూ అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ ఆగమయ్యనగర్లో 20.30 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీరోడ్డును కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వనస్థలిపురం కాలనీల నుంచి వచ్చే వరద నీరు ఆగమయ్యనగర్ ద్వారా పెద్దచెరువులోకి చేరుతోంది. అయితే... ట్రంక్లైన్ పనులు పూర్తికాకపోవడంతో వరదనీటితో రోడ్లు బురదమయంగా మారుతున్నాయని పలుమార్లు కాలనీవాసులు సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పాలకులు కాలనీల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం సీసీరోడ్డు వేయించానని, మరికొన్ని కాలనీలలో ముంపు సమస్య ఉందని మేయర్, జోనల్ కమిషనర్తో మాట్లాడి అవసరమైన నిధులను మంజూరు చేయించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మిడిదొడ్డి ఆంజనేయులు, కార్యదర్శి సతీష్రెడ్డి, ప్రతినిధులు జనార్ధన్రెడ్డి, వసుధ, సుజాత, వసంతి, కుదీరంబోస్, వెంకటాచారి పాల్గొన్నారు.

### ముఖద్వార నిర్మాణాన్ని నిలిపివేయాలని కమిషనర్కు వినతి

**హయత్నగర్, జనవరి 23 ప్రభాతవార్త:** విజయవాడ జాతీయ రహదారి నుంచి సాయికాలనీకి వెళ్లే మార్గంలో నిర్మిస్తున్న ముఖద్వార నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ పెద్దఅంబర్పేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ గంట అనుపమలక్ష్మారెడ్డి గురువారం కమిషనర్కు వినతిపత్రం అందించారు. 4వ వార్డులో ఎ1 బేకరీ పక్కన సాయికాలనీ, బ్యాంకు కాలనీలకు వెళ్లే 24 ఫీట్ల దారిలో ముఖద్వారాన్ని నిర్మిస్తున్నారని దాని కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఆయా కాలనీలకు వెళ్లే స్కూల్ బస్సులు, ఇతర వాహనాలతో రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుందన్నారు. వ్యాపార సముదాయాలకు సంబంధించి వాహనాలు అదేరోడ్డులో పార్కు చేస్తుంటారని ముఖద్వార నిర్మాణంతో రోడ్డు మరింత ఇరుకుగా మారి ప్రమాదాలు జరగడానికి ఆస్కారం ఉందన్నారు. వెంటనే పనులను నిలిపివేయాలని కోరారు.